# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 25
జులై 2024 , పేజీలు 08


## మొక్కల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, జులై 24,సూర్య మేజర్ న్యూస్:**



మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి శివ్‌ఆశిష్ సింగ్తో కలిసి జిల్లా అధికారులతో మొక్కలు నాటడం, సంరక్షణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతు మొక్కలు నాటి సంరక్షించాలని,భావితరాలకు మంచి వాతావరణం అందించడం బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. నాటేందుకు అవసరమైన మొక్కలను నర్సరీలలో సిద్ధం చేయాలని, జిల్లాలోని మున్సిపాలిటీల వారిగా మొక్కలు నాటడంపై లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, తదనుగుణంగా లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. నర్సరీలలో పెంచుతున్న మొక్కల ఎదుగుదలపై సంబంధిత అధికారులు ప్రతి వారం పర్యవేక్షించాలని, సెప్టెంబర్ 15వ తేదీ నాటికి బ్యాగ్స్ కన్వర్షన్ కొరకు మొక్కలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రజా ఉ పయోగకరమైన, నాణ్యమైన అధిక ఎత్తుగల మొక్కలను పెంచాలని, ప్రతి నర్సరీలో సుమారు 2 వేల వరకు వెదురు మొక్కలను పెంచాలని, వచ్చే సంవత్సరం అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులలో నాటేందుకు దాదాపు 6 లక్షల వెదురు మొక్కలను సిద్ధం చేయాలని, ఈ మొక్కలు పెంచడంతో ఆర్థికంగా ఆదాయం సమకూరుతుందని అన్నారు. అటవీ భూములలో వెదురు,ఇతర మొక్కల పెంపకంపై అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నర్సరీల అభివృద్ధి, మొక్కల పెంపకం, నాటడం సంబంధిత బిల్లులను సకాలంలో సమర్పించినట్లయితే నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఆబార్కీ, మద్యనిషేధ శాఖ ఆధ్వర్యంలో 5 వేల ఈత, ఖర్జూర మొక్కలు నాటడం లక్ష్యంగా కేటాయించడం జరిగిందని, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నీడనిచ్చే మొక్కలను నాటడం జరుగుతుందని, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల సమన్వయంతో సుమారు 3 వేల ఎకరాలలో మొక్కలు నాటేందుకు కార్యచరణ రూపొందించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 16 వేల ఎకరాల మామిడి తోటల పెంపకం జరుగుతుందని, మామిడి, జామ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని, ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణంలో తేమ ఉన్నందున మొక్కలు నాటేందుకు ఇది సరైన సమయమని, ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ శాఖల వారిగా కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, నర్సరీలలో మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**నిర్మల్ ప్రతినిధి జూలై 24, సూర్య మేజర్ న్యూస్**



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం దిలావార్ పూర్‌మండలం సిర్గాపూర్ శివారులోని 664 సర్వే నెంబర్ లో నూతనంగా నిర్మించనున్న సమగ్ర రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ స్థలాన్ని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన 17 ఎకరాల స్థలానికి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సర్వే నెంబరును సరిహద్దులను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఎడి ఆర్ సుదర్శన్, తహసిల్దార్ స్వాతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ , 24 జూలై సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ లతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, ప్రక్రియ నిర్వహణలో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పరిశీలన ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి,ఉప తహసిల్దార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన బాలికలు క్రీడారంగంలో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 జూలై సూర్య మేజర్ న్యూస్**

జిల్లా గిరిజన బాలికలు క్రీడారంగంలో అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల క్రీడా పాఠశాలలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆర్. రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ లతో కలిపి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక్కొక్క దత్తత తీసుకొని నాటి సంరక్షించాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన సహజవాయువు, సమతుల్య వాతావరణం అందించవచ్చని అన్నారు. గిరిజన బాలికల పాఠశాల నుంచి జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు పట్టుదలతో శ్రమించి మరింత తర్ఫీదు ఉంది అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించాలని అన్నారు. క్రీడా పాఠశాలలలో విద్యార్థులకు త్రాగునీరు, భోజనం, వసతి ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా నిరంతరం త్రాగునీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎ. సి. ఎం. ఓ. ఉద్ధవ్, ఎ. టి. డి. ఓ. క్షేత్రయ్య, గిరిజన క్రీడ అధికారి బండ మీనారెడ్డి, క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్

**తానూర్,జులై 24,సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోరిగాం, జవుల(కే), భోసి గ్రామాలను బుధవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ ఆకస్మికంగా పర్యటించి ఆయా గ్రామాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. బోరిగాం, జవుల(కే) గ్రామాల్లో నర్సరీలోని మొక్కలు పరిశీలించారు. బోరిగాం గ్రామ పంచాయతీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. తొలి సారి గ్రామానికి వచ్చిన అదనపు కలెక్టర్ ను మాజీ కో ఆప్షన్ సభ్యుడు బి.చంద్రకాంత్ యాదవ్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. భోసి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ తరగతి గదుల్లో వెళ్లి విద్యార్థులతో పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. నర్సరీలలో ఉన్న వివిధ జాతుల మొక్కలు, గ్రామపంచాయతీ పరిధిలో వివిధ కార్యక్రమాల్లో భాగంగా నాటిన మొక్కల గురించి అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం దృష్ట్యా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మురుగు కాలువలు,మంచి నీటి ట్యాంకులు శుభ్రంగా ఉంచుకోవాలని పైప్లైన్ లీకేజీలు లేకుండా చూడాలని సూచించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. సానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమంలో అందరు కలిసి మొక్కలు నాటి లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులు, నర్సరీలోని మొక్కలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వేంట ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎంపీవో మోహన్ సింగ్, ఈజీయస్ ఎపీఓ గంగాధర్, గ్రామపంచాయతీ కార్యదర్శుల బృందం పాల్గొన్నారు.





# ఇండ్ల స్థలాల పట్టాలకు మున్సిపాలిటీ వాల్యువేశన్ సర్టిఫికెట్‌లు ఎందుకు ఇవ్వడం లేదో వివరాలు వెల్లడించాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమాచార హక్కు చట్టం ద్వారా బిఎంఎస్ జిల్లా సెక్రెటరీ లేఖ

**బెల్లంపల్లి, జూలై 24, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి స్థలాల్లో ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న ప్రజల నివాస గృహాలకు మున్సిపాలిటీ ద్వారా వాల్యూవేషన్ సర్టిఫికెట్లు ఎందుకు ఇవ్వడం లేదో సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు వెల్లడించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరుతూ బుధవారం బీఎమ్మెస్ జిల్లా సెక్రటరీ వెంగళ రాయమల్లు పంపిన లేఖలో తెలిపారు. సింగరేణి బొగ్గు గనులు తమ రక్తాన్ని చెంతగా మార్చి దేశ ఇంధన ఉత్పత్తికి బెల్లంపల్లి కార్మికులు ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. వంద సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చినప్పటికీ ఆ పట్టాలకు ఎలాంటి విలువ లేకపోవడంతో ప్రజలకు ప్రభుత్వ బ్యాంక్‌లు ఇంటి లోన్లు ఇవ్వడం లేదని ఆయన లేఖలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన ఇళ్లకు ఎందుకు విలువ లేదని ఈ విషయం ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ (సీ డీ ఎం ఏ) కూడా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల బెల్లంపల్లి పట్టణంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఇందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సిడిఎంఏలు బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.

# సైబర్ మోసాలపై అవగాహన

**కాసిపేట, జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దుబ్బగూడెంలో గ్రామస్తులతో పాటు ఓపెన్ కాస్ట్ వద్ద కార్మికులకు వేర్వేరుగా సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు ఏఎస్ఐ బూర రవీందర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ బూర రవీందర్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్, ఆన్ లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు, క్రెడిట్ కార్డ్స్ సంబంధిత మోసాలు, ఇన్వెస్ట్మెంట్ మోసాలు, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, లోన్ యాప్ లు, ఓటీపీ, సైబర్ క్రైమ్ పోర్టల్, సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 పై వివరించారు. ఆన్ లైన్ మోసాలపై అడ్డుకట్ట వేసే విధాన అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే www.cybercrime.gov.in నందు రిపోర్ట్ చేయాలని, 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పెన్ గంగాలో పెరుగుతున్న నీటిమట్టం

**- వెంకట్రావుపేట్ బ్రిడ్జి వద్ద పోలీసుల బందోబస్తు**

**- అత్యవసరమైతేనే బయటికి రావాలి అని పోలీసుల హెచ్చరికలు**

**సిర్పూర్ (టి) జూలై 24, సూర్య మేజర్ న్యూస్:**

మహారాష్ట్రలోని ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో సిర్పూర్ (టి) సరిహద్దులో ప్రవహిస్తున్న పెన్ గంగలో నీటిమట్టం పెరుగుతుంది, వెంకట్రావుపేట్ సమీపంలో పెన్ గంగ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం పెరుగుతుండడంతో, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై డికొండ రమేష్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వెంకటరావుపేట బ్రిడ్జిని సందర్శించి పలు సూచనలను సూచించారు.గురువారం సాయంత్రం వరకు బ్రిడ్జి పై నుండి నీళ్లు వెళ్లే విధంగా నీటి ప్రవాహం కొనసాగుతుండడంతో ప్రజలకు ప్రయాణికులకు పలు సూచనలు తెలియజేశాడు,భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,అత్యవసరం అయితే తప్ప ప్రయాణం చేయరాదు ,రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సిర్పూర్ టి మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిర్పూర్ టి ఎస్ఐ దీకొండ రమేశ్ తెలిపారు. ముసురు వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండే వారు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండలంలో విస్తృతంగా వర్షాలు కురుస్తునందు వల్ల ప్రజలు వాగులు పొంగే రహదారుల్లో ప్రయాణాలు మానుకోవాలని , రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందునరోడ్లపై వెళ్లే ప్రయాణికులు సాహసాలు చేసి ప్రమాదాలకు గురికావొద్దని,ఆయా ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. రైతులు వాగులు దాటేటప్పుడు, ప్రజలు విద్యుత్ పరికరాలను తాకేటప్పుడు జాగ్రత్త వహించాలి. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, చెరువుల దగ్గరకి వెళ్ళకూడదు. పిడుగులు పడే ప్రమాదం దృష్ట్యా వర్షం కురుస్తున్న




సమయంలో చెట్ల కింద ఉండటం, ట్రాన్స్ఫార్మర్‌లు,విద్యుత్ స్తంభాలను తాకటం చేయకూడదు,మండలంలోని చెరువులు అలుగుల వద్ద పెద్దలు తమ పిల్లలను నదులలోకి, అలుగుల వద్దకు వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని తెలియజేశారు.మండలం లో ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు పోలీసు వారికి తెలియ జేయాలని కోరారు. మండలంలోని చెరువులు మరియు కుంటల వద్దకు చేపలు పట్టే వారు కానీ,నాటు పడవలు నడిపే వారు కానీ వెళ్లరాదని తెలియజేసినారు.వర్షాలలో విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం ఉందని మండల ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్త పడాలని, అలాగే విద్యుత్ సరఫరాలో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 ను సంప్రదించాలి ఆయన కోరారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## బిజెపి పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్

**తిర్యాణి,జులై24,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం కట్టుబడి ఉంది, కావాలనే బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు బడ్జెట్ పై రాద్ధాంతం చేస్తున్నాయని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి ధ్యేయంగా పన్నుల వాటాలో పెంపును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మరో మారు పేదల ప్రభుత్వము అని నిరూపించుకుంది తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి 26 వేల 216 కోట్లు రాష్ట్రానికి రానున్నాయనీ, గత ఏడాది రాష్ట్రానికి పన్నుల వాటా కింద 23,216 కోట్లు రాగా ఈసారి రూ.3,000 కోట్ల రూపాయలు అదనంగా ఇస్తున్నందుకు మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.దీంతోపాటు 15వ ఆర్థిక సంఘం నిధులు 2273 కోట్ల ప్రస్తుతం ఆర్థిక



సంవత్సరానికి కేంద్రం నుంచి రాష్ట్రానికి రానున్నాయి, ఇవే నిధుల్లో గ్రామీణ స్థానిక సంస్థలకు 147 కోట్లు అదనంగా ఇవ్వడాని మోడీ సహకారాన్ని మరియు పట్టణ స్థానిక సంస్థలకు 796 కోట్లుతో మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఓర్వలేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు.

# గుట్ట పక్క తండా గ్రామ వాసుల ఈకట్లు పట్టవా..?

**బోథ్, జులై 24,సూర్య మేజర్ న్యూస్**

గుట్ట పక్క తండా గ్రామ నికి వెళ్లే రోడ్డు ఎన్నో సంవత్సరాలుగా మట్టి రోడ్డు గానే ఉంది.తమ గ్రామం సోనాల గ్రామనికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటుందని,అలాగే తెలంగాణ(సోనాల) నుండీ మహారాష్ట్ర (కిన్వట్)కు వెళ్ళే అంతర్రాష్ట్ర రహదారి నుండి ఒక్క కిలో మీటర్ దూరంలో తమ గ్రామం ఉంటుందని, తమ గ్రామం నుంచి ప్రతి రోజు విద్యార్థులు ఉన్నత చదువుల కొరకు సోనాల మీదుగా ఇచ్చోడ, పొచ్చేరకు వెళ్ళడం జరుగుతుందని,అలాగే రైతులు నిత్యవసరాల కొరకు సోనాల మార్కెట్‌కు రావడం జరుగుతుందని,రోడ్డు నుంచి కిలోమీటర్ వరకు సరియైన బీటీ రోడ్డు లేకపోవడం, అలాగే మట్టి రోడ్డు సరిగా ఉండకపోవడం వల్ల ఇంకా చాలా ఇబ్బంది కలుగుతుందని గ్రామస్థులుఆవేదనవ్యక్తం చేశారు.వర్షాకాలంలో పిల్లలకు,వృద్ధులకు ఈ రోడ్డు పై ఉన్న గుంతలు మట్టి బురద తో అనేక ఇబ్బందులు కలుగు తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతమందికి



మొరపెట్టుకున్న ఏ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా తమ గ్రామ ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే తమ ఊరికి రోడ్డు పై ఎర్ర మట్టి వేసి రాకపోకలకు సాగేలా చూసి, ప్రజల ప్రయాణంలో కలిగే ఇబ్బందులను తొలగించాలని,దీనికి అధికారులు తమకు సహకరించగలరని గుట్టపక్క తండా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్టీఓ కు సన్మానం

**ముధోల్:జూలై24,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని ఎస్టీవో కార్యాలయంలో





సబ్ ట్రెజర్ ఉప కోశాధికారిగా (ఎస్టీఓ) సేవలందించి బదిలీపై జగిత్యాల డిటీవో కార్యాలయానికి వెళ్తున్న మానక సత్యనారాయణను బుధవారం ఎస్టీయూటీఎస్ శాఖ తరపున ఘనంగా శాలువాతో సన్మానించారు. అదేవిధంగా ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఎస్టీఓ ను సన్మానించి వారి సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్టీయూటీఎస్ సంఘ సభ్యులు మాట్లాడుతూ.. సత్యనారాయణ 13 సంవత్సరాలుగా చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ అధ్యక్షులు రవి జాదవ్, కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బీజి రావు, టక్కర్ రమేష్, జిల్లా బాధ్యులు రాజశేఖర్ చారి, రామాగౌడ్, పోలీస్ కర్ గంగాధర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి లైఫ్ సేవియర్ అవార్డులు ప్రధానం

### - అవార్డులు అందుకున్న ముధోల్ ఈఎంటి పండరీ, పైలెట్ నసురుల్ల ఖాన్



**ముధోల్, జులై24,సూర్య మేజర్ న్యూస్**

ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ద్వారా నడపబడుతున్న 108 అత్యవసర అంబులెన్స్ సేవలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నిర్మల్ జిల్లాకు చెందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పండరి, పైలట్ నసురుల్ల ఖాన్ లను 108 సంస్థ ప్రధాన కార్యనిర్వహణ అధికారి ( తెలంగాణ స్టేట్ హెడ్) ఎంఏ ఖాలిద్ హైదరాబాదులోని 108 సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో లైఫ్ సేవియర్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సమాచారం అందుకున్న వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్ లోకి తీసుకొని గాయాలు తగిలిన చోట కట్లు కట్టడం తగిన మోతాదులో ఆక్సిజన్ అందిస్తూ బిపి షుగర్ లెవెల్స్, నాడీ పరీక్ష, గుండె యొక్క లయ స్థితి, లాంటివి పరీక్షలు నిర్వహించి పేషెంట్ యొక్క సమాచారాన్ని హైదరాబాద్ కాల్ సెంటర్లోని డాక్టర్ కు ఫోన్ కాల్‌లో సమాచారం అందించి వారు ఇస్తున్న సూచనలను పాటిస్తూ కావలసిన మందులను అందిచి ఒకవేళ పేషంట్ అపస్మారక స్థితిలోకి వెళ్ళినట్లయితే సీపిఆర్ చేస్తూ గోల్డెన్ అవర్ లో త్వరితగతిన ఆసుపత్రికి చేర్చి క్షతగాత్రుల ప్రాణాలు కాపాడడంలో కీలకపాత్రను పోషించిన మెడికల్ టెక్నీషియన్, పైలట్లకు లైఫ్ సేవియర్ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా మేనేజర్లింగాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**భైంసా,జూలై 24,సూర్య మేజర్ న్యూస్**

బైంసా మండలంలోని వాలేగాం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవలే బదిలీ అయి వెళ్లిన ఉపాధ్యాయులు సంజయ్,సుజాత లను,ఇటీవలే పాఠశాలకు బదిలీ పై వచ్చిన రాధిక,సోనియాలను, అదేవిధంగా బదిలీ అయి వెళ్లిన గ్రామ పంచాయతీ కార్యదర్శి సింధూజ,నూతనంగా వచ్చిన కార్యదర్శి పోతన్న లను గ్రామాభివృద్ధి కమిటీ తరపున ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విడిసి అధ్యక్షులు శంకర్ పటేల్ మాట్లాడుతూ విడిసి తరపున ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్తి సహాయ సహాకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటీసీ మాణిక్ రావ్ పాటిల్, నాయకులు పోతన్న,గ్రామ పెద్దలు ,యువకులు పాల్గొన్నారు.





## తిర్యాని మండలంలో ఆషాఢ మాస బోనాలు



**తిర్యాని,జులై24,సూర్య మేజర్ న్యూస్:**

కోమురం భీం జిల్లా తిర్యాని మండలంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున అమ్మవార్లకు మండల శివ శక్తుల ఆద్వర్యంలో బోనాలను సమర్పించారు.ఉదయం మండల కేంద్రం నుండి స్థానిక కొమరంభీ చౌరస్తా వరకు డప్పు వాయిద్యాల నడుమ, శివ శక్తులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బోనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అరటి పల్లి స్టేజ్ వద్ద కొలువై ఉన్న సమ్మక్క సారక్క అమ్మవార్లకు బోనం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాతూ. వర్షాలు బాగా కుర్షి పంటలు బాగా పండాలని. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో శివ శక్తులు బోమ్మగోని సత్తా గౌడ్,కరిగించి బాపు, కరిగంటి లక్ష్మి, రమేష్, మాజీ జెడ్పిటిసి ఆత్రం చంద్రశేఖర్, పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోమ్మగోని శంకర్ గౌడ్, పోలస రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు సర్వసాధారణం సేవలు గుర్తిండి పోతాయి

### - సిర్పూర్ (టి) తాసిల్దార్ శ్రీనివాస్



**సిర్పూర్ (టి) జులై 24,సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీని సర్వసాధారణమని తాము పనిచేసిన కార్యాలయాల్లో చేసిన సేవలు జీవితకాలం గుర్తుండిపోతాయని సిర్పూర్ (టీ) తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. తహసిల్దార్ కార్యాలయములో గిర్దావర్‌గా విధులు నిర్వహిస్తు ముబీనుద్దిన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా ఆయనను సన్మానించారు.సిర్పూర్‌తో తమకున్న సంబంధాలను ఎల్లవేళలా గుర్తుంచుకుంటానని ముబీనద్దీన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తోపాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**వాంకిడి, జులై 24,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ అజయ్ కుమార్ కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జాబోరె పెంటు, మాజీ సర్పంచ్ తుకారాం, మాజీ ఎంపిటిసి నెటాక్టర్ వినోద్, నాయకులు అశోక్ మహెూల్కర్, అశుతోష్, తదితరులు పాల్గొన్నారు.



## నిశేధిత గంజాయి స్వాధీనం

**కాగజ్ నగర్, జులై 24, సూర్య మేజర్ న్యూస్:**



కాగజ్‌నగర్ మండలంలోని ఈజ్‌గాంలో ప్రభుత్వ నిషేధిత గంజాయిని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్‌నగర్ మండలం ఈస్గాంలో గంజాయిని విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈస్ గాంలోని విలేజ్ నో 8లో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో గ్రామానికి చెందిన దిలీప్ కుమార్ మండల్ ఇంట్లో తనిఖీ చేపట్టగా అతని ఇంట్లో ప్రభుత్వ నిషేధిత గంజాయి 200 గ్రాములు లభ్యమయ్యాయి. సదరు నిందితుడు మహారాష్ట్ర నుండి గంజాయిని తెచ్చి ఈస్‌గాం పరిసర గ్రామాల ప్రజలకు విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు. వాటి విలువ రూ. 6000 ఉంటుందని, గంజాయితో పాటు నిందితున్ని ఈస్ గాం పోలీసు స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. ఈ టాస్క్‌లో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ. వెంకటేష్ పీసీలు మధు, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### సింగరేణి భవిష్యత్తు
## నూతన ఉద్యోగులపై ఆధారపడి ఉంది

**శ్రీరాంపూర్, జులై 24, సూర్య మేజర్ న్యూస్:**



శ్రీరాంపూర్ ఏరియాలో కారుణ్య నియామకం పొందిన యువతీ, యువకులకు సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి బుధవారం,జనరల్ మేనేజర్ కార్యాలయంలో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి భవిష్యత్తు నూతన ఉద్యోగులపై ఆధారపడి ఉంది అని,అలాగే సింగరేణి సంస్థ కారుణ్య నియామకాలు చేపడుతూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని, దక్షిణ భారతదేశంలోనే సింగరేణి సంస్థ దేశానికే తలమానికంగా ఉందని అన్నారు,కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు సర్ఫేస్ జాబ్ కోసం ప్రయత్నం చేయకుండా గైర్హాజరు కాకుండా క్రమశిక్షణతో, సీనియర్ ఉద్యోగుల సలహాలు సూచనలు తీసుకుని ప్రమాద రహిత సింగరేణిగా ఉద్యోగం చేస్తూ సింగరేణిని లాభాల బాటలో తీసుకురావడానికి కృషి చేయాలని, సింగరేణిలో రెండవ తరానికి ఉద్యోగాలు రావడం మీ అదృష్టంగా భావించాలి అని అన్నారు. ఈరోజు వరకు శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో 3430 కారుణ్య నియామక పత్రాలను జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,డీజీఎం (పర్ ) పి అరవింద రావు, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, సీనియర్ పిఒ పి కాంతారావు, పిట్ కార్యదర్శి రామ్ చందర్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ సత్యనారాయణ సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకున్న
## మహిళలకు వ్రాత పరీక్షలు

**శ్రీరాంపూర్, జులై 24, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి సేవా సమితి శ్రీరాంపూర్ వారి ఆధ్వర్యంలో నేడు వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకున్న శ్రీరాంపూర్ ఏరియా మహిళలకు వ్రాత పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. కావున 2023 24 ఆర్థిక సంవత్సరంలో వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకున్న మహిళలు 477 మంది వ్రాత పరీక్షలకు హాజరు కావాల్సిందిగా శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం బుధవారం ఒక ప్రకటనలో తెలిపినారు.

## పదవి విరమణ పొందుతున్న అధికారికి సన్మానం

**శ్రీరాంపూర్, జులై 24, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ



మందిరంలో కార్పొరేట్ జనరల్ మేనేజర్ సేఫ్టీ గురువయ్య జులై 31న పదవీ విరమణ పొందుతున్న సందర్భముగా ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో42 సంవత్సరాల ఏడు నెలల సుదీర్ఘ సర్వీసు పనిచేసి పదవి విరమణ పొందుతున్న గురువయ్య అభినందనీయులని, సింగరేణి సంస్థ అభివృద్ధిలో,రక్షణలో అనేక మార్పులు తీసుకొచ్చిన గురువయ్య ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని, పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి ఎం సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్ రాఘు కుమార్, ఇంచార్జ్ ఎస్ఓటు జి ఎం గోపాల్ సింగ్,ఇందారం ఉపరితల ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ , ఏజెంట్లు ఏవీ రెడ్డి, రాముడు,డి వై సిఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, ఏరియా సర్వే అధికారులు వెంకటేశం , ఇన్చార్జ్ ఏరియా ఇంజనీర్ యాదయ్య , పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, ఇన్చార్జ్ ఐడ ఎస్ ఈ కిరణ్ కుమార్, ఐటి ప్రోగ్రామర్ శ్రీనివాస్, అన్ని విభాగాల గనుల మేనేజర్లు అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**లక్ష్మణ చాంద, జులై 24,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వడ్యాల్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిజిబి ఆర్ఎం డివిఎస్ రామారావు, ఆర్బిఐ ఏజీఎం అబ్దుల్ రేహామాన్, ఎల్డీఎం రామ్



గోపాల్, టి ఎల్ ఎల్డీసీ కన్వీనర్ రామ్ గోపాల్, బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, ఎస్ఎం ఓ అభినయ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు అశోక్ వర్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## బంబార ఆదర్శ పాఠశాలలో వైద్య శిబిరం

**వాంకిడి జులై 24,సూర్య మేజర్ న్యూస్,**

మండలంలోని బంబార గ్రామంలో గల గిరిజన సంక్షేమ ఆదర్శ పాఠశాలలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే వ్యాధులు సోకి అనారోగ్యాల బారిన పడతారని విద్యార్థులకు సూచించారు. అంటువ్యాధులు సోకకుండా తీసుకోవల్సిన జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పెందూర్ రవిదాస్, ఏఎన్ఎం సునంద. ఏఎన్హెచ్ఎ లక్ష్మి, హెచ్ఎం దేర్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో క్లోరినేషన్ చేయాలి
### - మండల ప్రత్యేక అధికారి కిషన్




**జన్నారం, జులై 24 ,సూర్య మేజర్ న్యూస్ :**

విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని ముందు జాగ్రత్తగా గ్రామాల్లో క్లోరినేషన్ చేయాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ కోరారు. బుధవారం జన్నారంలో ప్లాంటేషన్,నర్సరీని పరిశీలించారు. పొనకల్లోని ప్రాథమిక పాఠశాలను కిషన్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా కిషన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఉపాధ్యాయులుచక్కగా విద్యా బోధన చేయాలన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో మాట్లాడుతూ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో శశికళ,ఏపీవో రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, పొనకల్ గ్రామ కార్యదర్శి రేగొండ రాహుల్,బిల్ కలెక్టర్ అనిల్ తదితరులున్నారు.

## జన్నారంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




**జన్నారం, జులై 24 ,సూర్య మేజర్ న్యూస్ :**

మాజీమంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం మండల టిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు గుర్రం రాజారాం రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గళం విప్పే నాయకుడు కేటీఆర్ అని అలాంటి నాయకుడు రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. రానున్న రోజుల్లో మళ్ళీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ వేడుకల్లో మండల ప్రధాన కార్యదర్శి సుల్వ జనార్ధన్, మండల మాజీ అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్, పట్టణ అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్ జిల్లా మండల నాయకులు చెట్పల్లి సత్యం, జక్కు భూమేష్, లెక్కల మల్లయ్య, ఎల్లయ్య, సత్తన్న, కడార్ల నరసయ్య, రావుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్లో రక్తదానం చేసిన కమల విజయ ధర్మ

మాజీ మంత్రి టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన సందర్భంగా బుధవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్లో విద్యార్థి యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం శిబిరంలో జన్నారం మండలం తపాలపూర్ కు చెందిన కమ్మల విజయ ధర్మ పాల్గొని రక్తదానం చేశారు. పేదలకు రక్తదానం చేయడం అంటే జీవం పోసినట్లేనని ఆలోచనతో తన రక్తదానం చేశానని విజయ ధర్మ తెలిపారు.



# నేర నియంత్రణ లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి

**- కౌటల సీఐ సాధిక్ పాషా**

**సిర్పూర్ (టి) జులై 24,సూర్య మెజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోనీ బస్ స్టాండ్ ప్రాంతంలో సిర్పూర్ ఎస్ఐ డి కొండ రమేష్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాట్లపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సాధిక్ పాషా మాట్లాడుతూ నేరాలు నియంత్రణ, స్వీయ భద్రత కు సీసీ కెమెరాలు బాగా తోడ్పాటునిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాలు ఉండడం వల్ల నేరం చేయడానికి నేరస్తులు ఒకటికి రెండుసార్లు



ఆలోచిస్తారని తెలిపారు. ఎక్కడ నేరం చేసిన సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తుపట్టవచ్చని అన్నారు. ప్రజలు వ్యాపారస్తులు, సహాయ సహకారాలతో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలు, దాతల సాహాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలని



తెలిపారు. ప్రజల రక్షణ భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేయడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఉంటే గ్రామంలలో,కాలనీలలో ప్రజలకు రక్షణగా సెక్యూరిటీగా పనిచేస్తాయని తెలిపారు. ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమెరాలను ఎంతోగానో ఉపయోగ పడతాయన్నారు. నిందితులు ఏదైనా నేరం చేసినప్పుడు సీసీ కెమెరాల పుటేజ్ వల్ల కోర్టులో నిందితులకు తప్పకుండా శిక్ష పడుతుందని తెలిపినారు. సున్నితమైన ప్రాంతాల్లో నిఘా సిసి కెమరాలు ఎంతో కీలక ప్రాత వహిస్తాయని,సీసీ కెమెరాలవల్ల నేరాలు జరుగాకుండ నియత్రించవచ్చని అంతేకాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి కుడా ఉపకరిస్తాయన్నారు. ప్రజల,పోలీసుల సమన్వయంతోనే నేరాలు నియంత్రణ సాధ్యపడుతుందని సీఐ తెలిపినారు. ఈ సమావేశంలో వ్యాపారస్తులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**ఇచ్చోడ, జులై 24 సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇచ్చోడ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇచ్చోడ ఏఎస్ఐ లింబాజి విద్యార్థులు మొబైల్‌కు వచ్చిన లింక్ లను ఓపెన్ చేయవద్దని, ఫోన్లో ఎవరైనా వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎలాంటి సందర్భంలో కూడా ఇవ్వవద్దని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గణేష్, లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది, ఇచ్చోడ పోలీసులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలు



**బోథ్,జులై 24,సూర్య మేజర్ న్యూస్**

మాజీ మంత్రి బీ అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాలమేరకు బోథ్ మండల కేంద్రంలో బీఅర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు .

### కేటీఆర్ గురించి అభిమాని మనసులో మాట

ఉద్యమానికి కారకుడై నిలువెత్తు నిదర్శనమై. తెలంగాణ పోరాట యోధులలో నువ్వు ఒక్కడివై. మా యువతకు. నువ్వు ఒక వెలుగువై నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ.. మీ అభిమాని టిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మెడిచేల్మ ప్రవీణ్ తమ అభిమాన నాయకుడి బీఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్బంగా బోథ్‌లో ప్రభుత్వ పాఠశాలలో. మండల. ప్రధాన కార్యదర్శి ఎలక రాజు ఆధ్వర్యంలో. పిల్లలకి బుక్స్, పెన్నులు. ఇస్తూ ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు. నిర్వహించడం జరిగింది. మైనారిటీ యువ నాయకులు రఫీ కనుగుట్ట గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ ఉపాధ్యాయులు శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, రైతు సంఘం మండల అధ్యక్షుడు బోడ్డు శ్రీనివాస్, సుధీర్ రెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు వినయ్,జక్క బాపు రెడ్డి, పిప్పల్దారి మాజీ ఉప సర్పంచ్ బీం రావు,ఇఫ్తేకర్, సంతోష్,స్వామి,గంగారెడ్డి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



### తలమడుగు పంచాయతీ
## కార్యదర్శిగా గట్లేవర్ గజానన్

**తలమడుగు,జులై25,సూర్య మేజర్ న్యూస్:**



జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల బదిలీలో భాగంగా తలమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శిగా అశోక్ ఇంతకాలం వీధిలో నిర్వహించగా ఆయన ఝరి గ్రామపంచాయతీకి బదిలీ కావడంతో ఆయన స్థానంలో గట్లేవర్ గజానన్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంబటే గ్రామ వీధులలో తిరుగుతూ పరిసరాలు పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. గ్రామస్తులు గ్రామ యువకులు నూతనంగా విచ్చేసిన పంచాయతీ కార్యదర్శి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

### బదిలీపై వెళ్తున్న తాసిల్దార్‌ను సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**సిరికొండ జులై 24 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ నుండి కామారెడ్డికి బదిలీపై వెళ్తున్న తాసిల్దార్ విజయకుమార్ ను సిరికొండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు సన్మానించారు ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు సిరికొండ కొండలకు సేవలందించి కామారెడ్డి కి బదిలీపై వెళ్లడం ఉద్యోగులకు సర్వసాధారణమైన అని అన్నారు సిరికొండకు చేసిన సేవలు ఎమ్మార్వోగా మరువలేని సిరికొండ పార్టీ నాయకులు పెంటన్న అన్నారు ఎమ్మార్వో విజయకుమార్ మాట్లాడుతూ నేను చేసిన వృత్తిలో ఎక్కడ చేసిన మచ్చలేని అధికారిగా ఉన్నానని అలానే ఈరోజు సిరికొండ నుండి బదిలీపై వెళ్లడం చాలా బాధగా ఉన్న ఉద్యోగులకు ఇలాంటివి సర్వసాధారణమని అన్నారు ఈ కార్యక్రమంలో లతీఫ్ రోహిదాస్ మల్లేష్ రాజు మల్లయ్య నరసయ్య ఆక్తర్ తదితరులు పాల్గొన్నారు.



### అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి
### - అన్నమొల్ల కిరణ్ సిఐటియు.జిల్లా కార్యదర్శి

**ఆదిలాబాదు టౌన్,జులై25,సూర్య మేజర్ న్యూస్:**

సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో నెలకొన్న సమస్యలను అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి సర్వేలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా తలమడుగు మండలం ఝరి అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడారు. అంగన్వాడీలు స్వంత భవనాలు లేని చాలీచాలని ఇరుకు గదుల లాంటి రెంట్ రూమ్ లలో శిథిలావస్థకు చేరుకున్న కేంద్రాలలో అనేక సమస్యల నడుమ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. వర్షాలకు పైకప్పులు ఊరుస్తున్నా అందులోనే కేంద్రాలను నిర్వహించాల్సిన దుస్థితి నెలకొని ఉన్నది. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీలను అనుసంధానం చేస్తూ మూడవ తరగతి వరకు కేంద్రాలలోనే తరగతుల నిర్వహణ చేసేలా ఆలోచనలు చేయడం వాస్తవ పరిస్థితికి పూర్తిగా విభిన్నమని అన్నారు. అంగన్వాడీల వాస్తవ స్థితిగతుల పైన దృష్టి సారించి అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కనీస వేతనం ఇవ్వాలి పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలి. అద్దె భవనాల్లో కొనసాగుతున్నచోట స్వంత భవనాలు నిర్మించాలి. శిథిలావస్థకు చేరుకున్న భవనాలను తొలగించి నూతన భవనాలకు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మరోవైపు గ్రామపంచాయతీ కార్మికులకు నెలలు తరబడి వేతనాలు చెల్లించకుండా వెట్టిచాకిరీ చేయించుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇచ్చే అరకొర వేతనాలు కూడా సక్రమంగా చెల్లించకుండా ఉంటే కార్మికులు కుటుంబాలను ఎలా పోషించుకోవాలనిప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలి. పీఎఫ్ఈఎస్ఐ పెన్షన్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేష్ అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ధోని పెల్లి వెంకటమ్మ నాయకులు ఎం. అనసూయ,రాధా,టి. అనసూయ విజయ గ్రామపంచాయతీ యూనియన్ సభ్యులు అరుణ్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

గురువారం 25 జులై 024

# బడిలో వాన గొడుగుల క్రింద పాఠాలు

**బెల్లంపల్లి, జులై 24, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా నెన్నల మండలం కుష్ణ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని ఎనిమిదో తరగతి గది పైన స్లాబ్ క్రాక్ ఇచ్చి వర్షం వల్ల వాన కురుస్తుండడంతో నీరు అంతా లోనికి వచ్చి లోపల ఉన్న ఐఎఫ్బి టీవీ చెడిపోయినది తరగతి గదిలో పిల్లలు గొడుగులు పట్టుకొని కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పాఠశాలలో ఐదు తరగతులు ఉంటే మూడు తరగతులకు మాత్రమే తరగతి గదులు కలవు ఇప్పుడు ఇంకో తరగతి గది అందుబాటులో లేకుండా పోయింది. కావున అధికారులు స్పందించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుష్ణపెల్లికి అదనపు తరగతి గదులు మంజూరు చేయవలసిందిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కోరుతున్నారు.



## తిర్యాణి మండలంలో
# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తిర్యాని,జులై24,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను స్థానిక కొమరం భీం చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు సుపరిపాలన అందించి ప్రజల మన్ననాలను, పొందిన నాయకుడిగా కేటీఆర్ కు గొప్ప పేరు ఉందని కొనియాడారు. ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆత్రం చంద్రశేఖర్,పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బొమ్మగోని శంకర్ గౌడ్,తోట లచ్చన్న, పొలాస రమేష్,రవి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మూగజీవి అంత్యక్రియలు



**బజార్ హత్నూర్,జులై 24 ,సూర్య మేజర్ న్యూస్**

బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామంలో మూగజీవి (ఎద్దు) కి ఘనంగా అంతయక్రియలు నిర్వ హించారు. వివరాల్లోకి వెళితే గిర్నూర్ గ్రామం లోని అష్టం భూమన్న దగ్గర ఉన్న ఎద్దు బుధవారం ఉదయం మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పరవశమయ్యారు వారి దగ్గర గత ఇరవై అయిదు సంవత్సరాల నుండి వారి వద్దే ఉంది ఎద్దు వచ్చిన నాటి నుండి వారికి పంటలు బాగా పండినాయని అన్నారు. అనంతరం ఎద్దుకు పూజ చేసి ఎడ్ల బండిలో ఘనంగా డప్పు చప్పుళ్ళతో ఊరేగింపు చేసి వారి చేనులో గోతి తీసి అందులో పూడ్చిపెట్టారు.

## యువజన కాంగ్రెస్ మండలం అధ్యక్ష బరిలో మునేశ్వర్ క్రాంతి కిరణ్



**ఇచ్చోడ, జులై 24 ,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు ఆన్లైన్ ద్వారా నిర్వహించే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా ఇచ్చోడ మండల అధ్యక్ష బరిలో మండలానికి చెందిన మునేశ్వర్ క్రాంతి కిరణ్ నిలుస్తున్నారు ఈ మేరకు ఆయన గడువు లోగా తన మెజార్టీని సాధించి మండల అధ్యక్షుడిగా ఎన్నిక అయ్యేందుకు ఆదివారం ఆన్లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశారు. బోత్ నియోజక వర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆదేశానుసారం యువజన కాంగ్రెస్ ఇచ్చోడ మండల అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఈయన ఆన్లైన్ ద్వారా 35 సంవత్సరాల లోపు వారు తమ ఓటింగ్ లో పాల్గొని ప్రత్యేక యాప్ ద్వారా తనను గెలిపించాలని కోరుతున్నారు.

## రోడ్డుపై గుంతలను పూడ్చిన యువకులు

ఇచ్చోడ, జులై 24 సూర్య మేజర్ న్యూస్ :

ఇచ్చోడ మండల కేంద్రం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తత్కాలిక ప్రయాణ ప్రాంగణంముందర రోడ్డు గుంతల మయంగా మారింది. దీంతో ప్రయాణికులకు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు ఇబ్బందులు తప్పడం లేదు, కాగా మండల కేంద్రానికి చెందిన మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, ఆధ్వర్యంలో యువకులు శ్రమదానం చేసి గుంతలలో రాళ్లు వేసి పూడ్చారు .పలువురు ప్రయాణికులు వారిని అభినందించారు.



## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి గుండు సున్నా



**లక్ష్మణ చాంద, జూలై 24 సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా మిగిలిందని తాజా మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, తాజా మాజీ ఎంపిటిసి గుజ్జరి గణేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈటెల శ్రీనివాస్ లు ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా అధిక నిధులు రాబట్టలేకపోయారన్నారు.. ఇకనైనా తెలంగాణ ప్రజలు మేల్కొని రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేలా ప్రతీ ఒకరు కృషి చేయాలన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తేనే తెలంగాణ మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి - మండల ప్రధాన కార్యదర్శి కర్పే శ్రీనివాస్

**బోథ్, జులై 24,సూర్య మేజర్ న్యూస్**

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బోథ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి కర్పె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం బోథ్ పట్టణంలోని కార్మికుల అడ్డా వద్ద కార్మికులతో సమావేశం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 26న ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమానికి అధికసంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘంఅధ్యక్షులు సత్యనారాయణ క్యాషియర్ రాజేశ్వర్,శ్రీను,శంకర్,రమేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**సిరికొండ,జులై24,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలోని స్థానిక హరితవనం పార్కులో సిరికొండ మండల పార్టీ నాయకులు మొక్కలు నాటారు ఈ సందర్భంగా సీనియర్ పార్టీ నాయకులుపెంటన్న,తోకలచిన్నరాజన్న,లతీఫ్,మల్లేష్ మాట్లాడుతూ మాజీ మంత్రి తారక రామారావు మంత్రిగా ఉన్నప్పుడు అనేక కార్యక్రమాలతోపాటు తెలంగాణ అభివృద్ధికి కృషి చేసిన ఘనత ఆయనకి దక్కుతుందని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని ధీమా వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ పూర్తిగా అంటూ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. సునీల్,విజయ్కుమార్,రోహిదాసు,లస్మన్న, విజయ్.గణేష్,రాజు మూస సూర్యవంశీ, రాజు,మారుతి, రాజేష్, అక్తర్. సురేష్,నారయణ, సుర నారాయణ,అశోక్,ప్రకాష్, పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ జన్మదినం సందర్బంగా
# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణి

**బజార్ హత్నూర్,జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

మండలకేంద్రంలో ఘనంగా భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా మండల యువజన సంగం అధ్యక్షుడు డబ్బుల చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పండ్ల పంపిణి కారిక్రమం చేపట్టడం జరిగింది .అలాగే మొక్కలు నాటడం జరిగింది ఇట్టి కారిక్రమం లో మాజీ సర్పంచ్ సాయన్న, మాజీ ఉప సర్పంచ్ చాట్ల విలాస్, నాయకులు దీసి రమణ,ప్రశాంత్ పాండే, నారది మల్లేష్, తాండ్ర శ్రీనివాస్, జనర్దన్, కూనింటి ప్రభాకర్, బాల సురేష్ , సుకుమర్ భువనచంద్ర, లింగన్న ,అజయ్, సాయి ,తారక్, మని, వర్ధిన్, మిన్ను ,వినోద్, చంద్ర శేఖర్, శ్రీనివాస్, వినోద్, విజయ్, కాల్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను రికవరీ చేసిన పోలీసులు

**జన్నారం, జూలై 24,సూర్య మేజర్ న్యూస్:**

జన్నారం మండలం పునకల్ గ్రామపంచాయతీలోని గాంధీనగర్ కాలనీకి చెందిన నలుగురు అజయ్ కుమార్ సామ్సంగ్ మొబైల్ ఫోన్ జూలై 30 2023 సంవత్సరం న పోగొట్టుకోవడంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. టేక్ టీం కానిస్టేబుల్ రవి, చంద్రమౌళిలు సి ఇ ఐ ఆర్ పోర్టల్ సహాయంతో ట్రేస్ చేసి ఫోన్ ను స్వాధీనం చేసుకుని సంబంధిత అజయ్ కుమార్ కు బుధవారం అప్పగించినట్లు ఎస్సై గుండేటి రాజ వర్ధన్ తెలిపారు.అదేవిధంగా జాడి సత్యనారాయణకు చెందిన వన్ ప్లస్ నార్డ్ సి ఈ మోడల్ మొబైల్ ఫోన్ను 2023 జూలై 19న పోగొట్టుకోవడంతో ఆ ఫోను సైతం రికవరీ చేసి సత్యనారాయణకు అందజేసినట్లు ఎస్సై రాజ వర్ధన్ తెలిపారు.

### 11వ వార్డులో పలు చోట్ల డ్రైనేజ్ నీరు

## రోడ్డుపైన వీధుల్లో.. బురద

### - మున్సిపల్ కమిషనర్‌కు యూత్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

**లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలో రోడ్ల సమస్యను తీర్చాలని యూత్ నాయకుడు సూరం చంద్రమౌళి కమిషనర్ ను కోరారు. శుక్రవారం యూత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డ్ లొ వర్షం కారణంగా పలు చోట్ల డ్రైనేజీ,గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. చాలా చోట్ల డ్రైనేజీ సదుపాయం లేక డ్రైనేజీ నీరు రోడ్డు పైన చేరుతుందన్నారు. ప్రజలు డెంగీ, మలేరియా బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై కమీషనర్ దృష్టి సారించాలన్నారు. గత నాలుగు రోజులు గా కురుస్తున్న



వర్షాల కారణంగా పట్టణంలోని పలు విదుల్లో రోడ్లు బురద మయంగా తయారై నడవటానికి ఇబ్బంది కరంగ మారిందన్నారు. డ్రైనీజీలు నిండి రోడ్లపై మురికి నీళ్ళు పారతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పలు సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలనీ చైర్మన్, కమిషనర్ వివరించారు. సమస్యలను తొందరగా



పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజుల శ్రీనివాస్, గెల్లు తిరుపతి . ఆయిళ్ల రాజన్న, నస్పూరి సత్తన్న, పాల్గొన్నారు.



## గిరిజనుల కష్టాలు తీరేదెన్నడు..?

### - అత్యవసర సమయాల్లో ప్రాణాలు గాల్లో దీపాలే

### - నిండు కుండలను తలపిస్తున్న ఒర్రెలు

**బెజ్జూర్,జూలై 24,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని పలు గిరిజన గ్రామాలకు రెండు రోజుల నుండి మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి.గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుష్ణపల్లి,సోమిని గ్రామాల మధ్యలో ఉన్న రెండు ఒర్రెలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.అంతేకాకుండా తలాయి మార్గంలో ఉన్న వంతెన మునిగి పైనుండి కూడా నీళ్లు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి.దీంతో



గిరిజన గ్రామాలు సుస్మీర్, సోమిని, గెర్రెగూడ, బండలగూడ, చింతలగూడ,మొగవెల్లి,కోయపల్లి,పాత సోమిని గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రాలేని పరిస్థితి దాపురించింది.తలాయి నుండి కూడా మండల కేంద్రానికి రాకుండా రెండు ఒర్రెలు నిండుగా ప్రవహిస్తున్నాయి.ప్రాణహిత నది నిండుగా ప్రవహిస్తుండడంతో బ్యాక్ వాటర్ ఎక్కువై తలాయి మార్గంలో ఉన్న రెండు ఒర్రెలు దాటకుండా ఉన్నాయి.దీంతో తలాయి,తిక్కపెల్లి,భీమారం గ్రామాల ప్రజలు కూడా మండల కేంద్రానికి రాలేని పరిస్థితి నెలకొంది.

### నాయకుల మాటలు నీటి ముట్టలేనా?

మండల కేంద్రానికి ప్రతినిత్యం వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అంతేకాకుండా అత్యవసర పరిస్థితి ఎదురైనట్లయితే ఆసుపత్రికి కూడా వెళ్లకుండా



మంచానికే పరిమితం అయ్యే పరిస్థితి ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఆయా గిరిజన గ్రామాల్లో వర్షాకాలం వచ్చిందంటే ఆదివాసి గిరిజనులు అత్యవసర సమయాల్లో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతుకు వెల్లదీస్తున్నారు.ఒర్రెలను దాటలేక మహిళలు ప్రసవ వేదనను అనుభవించిన సందర్భాలు కూడా ఉన్నాయి.ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా తమ బాధను మాత్రం ఎవరూ పట్టించుకోవడంలేదని వారు ఆవేదన చెందుతున్నారు.ఎన్నికల సమయంలో నాయకులు వచ్చి వంతెనలు నిర్మిస్తామని హామీ ఇచ్చినప్పటికీ హామీలన్నీ నీటిమూటలై పోతున్నాయని వంతెనలు మాత్రం నిర్మించడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు,నాయకులు స్పందించి ఒర్రెలపై వంతెనలు నిర్మించి తమ బాధలు తీర్చాలని వారు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలి

**ఇచ్చోడ, జులై 24 సూర్య మేజర్ న్యూస్**

సృజన వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాస్ అన్నారు.ఇచ్చోడ మండలం దుబాయ్ పేట గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో మొత్తం 30 మందిని పరీక్షించి ఉచిత చికిత్స అందజేశారు. సీజనల్ వ్యాధులు రక్తపోటు, రక్తహీనత,నివారణ చర్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోవైద్య సిబ్బంది,వసంత్ రావు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## భోడ కాకరకు బలే గిరాకి



**నేరడి గొండ, జులై 24,సూర్య మేజర్ న్యూస్**

ప్రతి సంవత్సరం సీజన్ లో ప్రకృతి సిద్ధంగా అడవిలో కాసే తీగ జాతికి చెందిన అడవి కాకర,బోడ కాకర, ఆగ కాకర, అనే పేర్లతో పిలుస్తుంటారు. ఇవి వర్షాకాలము లో జులై నుండి అక్టోబర్ మాసం వరకు మాత్రమే కాసే కూరగాయలు, వీటిలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని నిపుణులు చెపుతుంటారు. వీటి మార్కెట్ చికెన్ ధరల కంటే ఎక్కువగా ఉందని మాంసాహారంలో లేని ప్రోటీన్ ఈ అడవి కాకరలో దొరుకుతుందని ఈ సంవత్సరం ముందుగానే మార్కెట్లోకి వచ్చాయి అందుకే దీనికి ఎక్కువ ధర రూ 300/- డిమాండ్ ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

### రైతులను ఇబ్బంది

## పెడుతున్న బ్యాంకు అధికారులు



**నేరడిగొండ, జులై 24,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ లోని ఐకెపి వెలుగు బాకీ అనుకుంటా గతంలో చనిపోయిన తండ్రి బాకి అంటూ మరియు తండ్రికి 62000 లోన్ ఉండగా పట్ట కొడుకుల పేరు మీద తల్లి పేరు మీద మారడం జరిగింది తండ్రి బాకీ పట్టుకోకుండా బ్రాంచ్ మేనేజర్ కొడుకులకు క్రాబ్ లోని ఇవ్వడం జరిగింది ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీని ఆయన ఒక భార్య బాకిని మేనేజర్ ఇవ్వను అంటూ 3 రోజుల నుంచి సతాయిస్తున్నారు వీరే కాకుండా రుణ గ్రహీతలను బ్యాంకు చుట్టూ తిప్పుతున్నారని గిరిజన లంబాడీల ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ మండిపడ్డారు ఇప్పటికైనా పై అధికారులు దీనిని స్పందించి మరోసారి ఇటువంటి సంఘటన జరగకుండా చర్య తీసుకోవాలని మహేందర్ జాదవ్ అన్నారు.

### కుంటాల జలపాతనికి

## దూలపల్లి ట్రైని ఎఫ్ బి ఓ ల సందర్శణ

**నేరడిగొండ, జులై 24, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలోనే ఎత్తైన కుంటాల జలపాతానికి బుధవారం రోజున అటవీశాఖ ఏసీడి రామ్మోహన్ ఆధ్వర్యంలో దుల పల్లి అకాడమీ నుండి 35వ బ్యాచ్ కు చెందిన 33మంది ట్రైనీ ఫారెస్ట్ బిట్ ఆఫీసర్స్ మండలంలోని కుంటాల జలపాతాని సందర్శించి జలపాతం అందాలను వీక్షించారు.కుంటాల జలపాతం అభివృద్ధి ప్రాముఖ్యత విశిష్టత,అటవీ రక్షణ సిరిచేల్మ రేంజ్ గురించి ఎఫ్ఆర్ఓ గణేష్ వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ వసంత్ ఎఫ్ బి ఓ సచిన్ తదితరులు పాల్గొన్నారు.



### పార్టీ కార్యాలయంలో

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రామకృష్ణాపూర్, జులై 24, సూర్య మేజర్ న్యూస్.**

జనహృదయనేత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ ఆదేశానుసారం చెన్నూరు నియోజకవర్గం, క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, డాక్టర్ రాజా రమేష్ బాబు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రిలో...**

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను మందమర్రి పట్టణంలోని టీబీజీకేఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగిలి రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 35 విభజన హామీలను తుంగలో తొక్కి, రాజకీయ శక్తిగా ఎదిగిన ఆంధ్రప్రదేశ్, భీహార్ లకు పెద్దపీట వేసి కేంద్రంలోని భాజపా అధికారాన్ని కాపాడుకోవడం కోసం తెలంగాణకు మొండి చెయ్యి చూపారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విభజన హామీల పక్కదారి పట్టించిన కేంద్రం ప్రభుత్వంపై ఎంపీలు, రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేసి విభజన హామీలు తెలంగాణలోను అమలు అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. అబద్దాల పునాదుల మీద ఉన్న కాంగ్రెస్ పార్టీతో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగదని, రాబోవు రోజుల్లో బారాస పార్టీని బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సంపత్, బండారి సూరి బాబు, నలువల సమ్మయ్య, బడికెల సంపత్, అబ్బాస్, మద్ది శంకర్, పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, టీబీజీకేఎస్ నాయకులు ఫిట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్

**నిర్మల్ జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ లోని మున్సిపల్ పారిశుద్ధ్య వాహనాలకు జీపీఎస్ పరికరాలను అమర్చినట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్ బుధవారం తెలిపారు. పట్టణంలో చెత్త సేకరణకు వెళ్లే వాహనాలు ఎక్కడెక్కడ తిరుగుతున్నాయో, పని సక్రమంగా జరుగుతున్నది లేనిది గమనించడానికి వారి పనితనాన్ని తెలుసుకునేందుకు శ్రమించే కార్మికులకు తగినగుర్తింపు ఇవ్వడానికి జీపీఎస్ ట్రాకింగ్ విధానం అమలు చేసినట్టు పేర్కొన్నారు. డ్రైవర్లు వాహనాలను దారి మళ్లించడం, వాటిని ఎక్కడ పడితే అక్కడ నిలిపి విశ్రాంతి తీసుకోవడం వంటి పనులకు అడ్డుకట్ట పడనుందని తెలిపారు.




## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - ఎస్ఐ ఎస్ రాజశేఖర్

**మందమర్రి టౌన్, జులై 24, సూర్య మేజర్ న్యూస్.**

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ హెచ్చరించారు. మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేకే 2 టోల్ గేట్ వద్ద బుధవారం పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్సై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ యాక్ట్ పాటించని వాహనదారులను గుర్తించి, వారితో సామాజిక బాధ్యతగా వాహనదారులకు ప్లకార్డులతో ఇతర వాహనదారులకు అవగాహన వచ్చే విధంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మైనర్లు, లైసెన్సు లేనివారు వాహనం నడుపుతూ పట్టుబడితే, వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ లకు సంబంధించిన పత్రాలను కచ్చితంగా వెంటనే ఉంచుకోవాలని సూచించారు. కచ్చితంగా కనబడేలా వాహనానికి నంబర్ ఉండాలని ఎస్సై సూచించారు.

### సింగరేణి సేవ సమితి శిక్షణతో

## మహిళా నిరుద్యోగులకు ఉపాధి

### - సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు సవితా మనోహర్

**మందమర్రి టౌన్, జులై 24, సూర్య మేజర్ న్యూస్.**

మహిళా నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని ఏరియా జిఎం ఏ మనోహర్, ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్ లు అన్నారు. మందమర్రి ఏరియా సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్షలు నిర్వహించి, సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నూతన వృత్తి శిక్షణ తరగతులను బుధవారం సిఈఆర్ క్లబ్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ఏరియా జిఎం ఏ మనోహర్, ఏరియా సేవా అధ్యక్షురాలు ఏ సవితా మనోహర్ లు ముఖ్యఅతిథులుగా హాజరై శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు నూతన కోర్సులను ప్రారంభించారు. సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 246 మంది టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, కంప్యూటర్ డిసిఏ కోర్సులకు రాత పరీక్షలు నిర్వహించారు. అనంతరం శిక్షణ పొందిన సుమారు 187 మంది మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను వృత్తి శిక్షణ కోర్సులైన టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, కంప్యూటర్ డిసిఏ, స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులను ప్రారంభించారు. అనంతరం నూతన వృత్తి శిక్షణ తరగతులకు అవసరమైన మెటీరియల్ అందజేశారు. అనంతరం ఏరియా జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమంలో ముందుంటుందని, ఇంకా అనేక కార్యక్రమాలను సైతం నూతనంగా చేపడుతుందని తెలిపారు. మహిళలు, యువతులు, యువకులు ఈ అవకాశాలను వినియోగించుకొని, స్వయం ఉపాధి పొంది, తమ కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా డివైపిఎం ఆసిఫ్, ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ రీజినల్ అధికారి జే అనసూయ, హైదరాబాద్ సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యలయ్ డిఓ నరేష్, సేవాసమితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల సమైక్య సర్వసభ్య సమావేశం

**నిర్మల్ జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండల సమైక్య సర్వసభ్య సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు నేరెళ్ల ఉమా అధ్యక్షతన సమావేశం చేపట్టారు. మండల సమైక్య లావాదేవీలు చేపట్టిన కార్యక్రమాలు ఆడిట్ రిపోర్టును పలువురికి వివరించారు. అనంతరం గత సంవత్సర పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా కొనసాగించేందుకు సభ్యులందరూ తీర్మానం చేశారు. డీపీఎం ఐబిబిఎల్ జ్ఞాను, ఏపీఎంలు బోసు సుదర్శన్, సీసీలు సంతోష్ జ్యోతిర్మయి రేఖ భోజన్న తదితరులున్నారు.

## సంబరాల్లో ఆకట్టుకున్న నిర్మల్ చిన్నారి

**నిర్మల్ జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

నృత్య మాల నాట్య కళ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న తెలంగాణ-2024 బోనాల సంబరాల కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన పలువురు చిన్నారులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన కూచిపూడి డాన్స్ మాస్టర్ నవ్య ఆధ్వర్యంలో గంజి ఆరాధ్య నృత్యం పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారిని వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అభినందించారు.

## కనీస వేతనం ఇవ్వాలని వినతి

**నిర్మల్ జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీ నగర్లో గల గిరిజన ఫిల్లింగ్ స్టేషన్లో పని చేస్తున్న నౌజర్ వర్కర్లకు కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని కోరుతూ గిరిజన కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొట్నాక తిరుపతికి వినతిపత్రం అందజేశారు. గిరిజన సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తేనె శుద్ధి కర్మాకారం, గిరి సబ్బుల ఫ్యాక్టరీ, ఫిల్లింగ్ స్టేషన్ను సందర్శించారు.

## బెల్లంపల్లి లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి ,టౌన్జులై24 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ మాజీ ఐటీ మినిస్టర్ బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కేటీఆర్ జన్మదిన సందర్భంగా బెల్లంపల్లి బీ ఆర్ఎస్, పార్టీ క్యాంప్ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశానుసారం,బెల్లంపల్లి బీ ఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ కోఆప్షన్ మెంబర్ షేక్ వాజిద్,సాజిత్ ,టౌన్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ అలీ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా మంచిర్యాల జిల్లా ట్రస్మా ఎన్నికలు

### - ట్రస్మా అధ్యక్షునిగా దామెర్ల సిద్దయ్య

**మంచిర్యాల టౌన్, జులై 24, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ ప్రైవేట్ పాఠశాలల యజమాన్య సంఘం (ట్రస్మా) మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. జిల్లా నూతన అధ్యక్షునిగా దామెర్ల సిద్దయ్య (లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల, మందమర్రి), జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏనుగు శ్రీకాంత్ రెడ్డి (స్లేట్ ఉన్నత పాఠశాల, జన్నారం) కోశాధికారిగా డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రస్మా జిల్లా సర్వసభ్య సమావేశం జూలై 20న మంచిర్యాల పట్టణంలో నిర్వహించగా, ఈ సమావేశంలో జిల్లా పాత కమిటీని రద్దు చేయడంతో పాటు, అదే రోజు ఎన్నికలు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ ఎన్నికలకు చీఫ్ ఎన్నికల అధికారులుగా పెద్దపల్లి కి చెందిన ఏ కేశవరెడ్డి, సుల్తానాబాద్ కు చెందిన ఏ బుచ్చిరెడ్డి, అబ్జర్వర్లుగా కరీంనగర్ కు చెందిన యాదగిరి శేఖర్ రావు, అదిలాబాద్ కు చెందిన బి ఆదినాథ్ లు నియమించబడ్డారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారికంగా నిర్వహించిన ఈ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసేందుకు జూలై 23 చివర తేదీ గా ప్రకటించారు. జిల్లా అధ్యక్ష పదవికి దామర్ల సిద్దయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి పదవికి డాక్టర్ చంద్రమోహన్ లు నామినేషన్ దాఖలు చేశారు. ప్రతి పదవికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో నామినేషన్ దాఖలు చేసిన సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధానకార్యదర్శి, కోశాధికారుల ప్రమాణస్వీకారం జూలై 31న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు ట్రస్మా రాష్ట్ర నాయకుడు రాపోలు విష్ణువర్ధన్ రావు, జిల్లాలోని పాఠశాల యజమానులు శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా సంఘానికి సహకరించిన జిల్లాలోని ట్రస్మా సభ్యులందరికీ, తోడ్పాటు అందించిన రాజకీయ నాయకులకు, విద్యాశాఖ అధికారులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మల్ జిల్లా ఎస్పీని కలిసిన కార్పొరేషన్ చైర్మన్

**నిర్మల్ జూలై 24, సూర్య మేజర్ న్యూస్ :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన కోట్నాక తిరుపతి నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిలను కలిశారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.